క్లుప్తంగా

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

మల్దకల్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్ సూచించారు. శనివారం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు, వంట నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం పెద్దొడ్డి ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రెడ్డి, భాస్కర్, జాకీర్ హుస్సేన్, సుబాన్, మనెమ్మ, నాగేశ్వరరావు, ప్రదీప్, ప్రశాంత్, పద్మ పాల్గొన్నారు.

పరిపాలన పడకేసింది



అయిజ: కాంగ్రెస్ పార్టీ హయాంలో పరిపాలన పడకేసిందని బీజేపీ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని బింగుదొడ్డి గ్రామాన్ని బీజేపీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, కనీస మౌలిక వసతులు కల్పించడంలేదని, రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం పనులు చేపట్టడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రదీప్ కుమార్, లక్ష్మణ్‌గౌడ్, నరసింహులు, వినోద్, నాగరాజు, వెంకటన్న, దొడ్డెన్న పాల్గొన్నారు.

తిమ్మప్ప స్వామికి ప్రత్యేక పూజలు



అయిజ: పట్టణ సమీపంలోని కట్టకింది తిమ్మప్ప స్వామి ఆలయంలో శనివారం భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు ఆలయ పరిసర ప్రాంతాల్లో దాసంగాలు పెట్టారు. నెల రోజుల పాటు ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ వారు అర్చకులు తెలిపారు.

వైభవంగా చిన్న జాతర ప్రారంభం



గద్వాలటౌన్: గద్వాల చిన్న జాతరగా పిలువబడే శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శనివారం ఉదయం పుణ్యహవాచకము, అంకురారోహణం చేపట్టారు. సాయంత్రం కనులపండువగా స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించారు. ఆదివారం రాత్రి రథోత్సవం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు రాజవంశీయులు డాక్టర్ విక్రంసింహారెడ్డి, డాక్టర్ సుహాసిని రెడ్డి, సంయుక్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు నిరంతరం కృషి చేయాలి



అయిజ: క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరిచేందుకు నిరంతరం కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకుడు సంకాపురం రాముడు అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా వెంకటాపురంలో యువకులు క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో తిమ్మయ్య, భద్రయ్య, ఉరుకుందు, ముక్తార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం



ఉండవెల్లి: మండలంలోని మారమునగాల-1, 2 గ్రామాల్లో పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు గర్భకోశ వ్యాధులపై సూచనలు, సలహాలు చేశారు. పాడి పశువులకు పోషణపై, గాలికుంట వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. 20 గేదెలు, 55 పశువులకు, గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. 75 దూడలకు నట్టల నివారణ మందులు, 12 సాధారణ చికిత్సలను పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు శిరీష, సతీష్ కుమార్, శంకరయ్య, హరిప్రియ, ప్రభాకర్ పాల్గొన్నారు.

రామానుజన్‌కు ఘన నివాళి



గద్వాలలో గణిత ప్రదర్శన గురించి వివరిస్తున్న ఎస్ఆర్ స్కూల్ విద్యార్థులు



చాగదోణలో 1729 ఆకారంలో విద్యార్థులు



మానవపాడులో..

- ఆకట్టుకున్న గణిత నమూనాలు..
- నిత్య జీవితానికి అన్వయం
- ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిత్రపటాలకు పూలమాలలు

సాక్షి, నెట్‌వర్క్: జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలతో పాటు గద్వాలలోని ఎస్ఆర్ విద్యానికేతన్, విశ్వభారతి హైస్కూల్, విశిష్ట నోబుల్ హైస్కూల్, కాకతీయ హైస్కూల్, ప్రగతి విద్యానికేతన్, మాంటిస్సోరి, శారద విద్యానికేతన్, విశ్వేశ్వరయ్య హైస్కూల్ తదితర పాఠశాలల్లో శనివారం 'గణిత ప్రదర్శన' నిర్వహించారు. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. త్రికోణమితి, జామెట్రి, అనలిటికల్ జామెట్రి, జామెట్రికల్ ఆకారాలు, మ్యాజిక్ విత్ మ్యాథ్స్, గణితంలో ఆటలు, అల్జీబ్రా, అర్థమెటిక్ ఈక్వేషన్స్, పజిల్స్, గణితంతో గణితేతర ఆకారాల విభాగాల్లో పలు నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. వాటి ఆధారంగా సమస్యలను పరిష్కరించే విధానం, గణిత శాస్త్రవేత్తల సూత్రాలపై ఆధారంగా నూతన గణిత ఆవిష్కరణలను అభివృద్ధి చేస్తున్న తీరును విద్యార్థులు కళ్లకు కట్టినట్లు వివరించారు. క్లిష్టమైన సమస్యలను పురాతన వేద గణితం ద్వారా సులువైన పద్ధతుల్లో పరిష్కరించే విధానాన్ని, చిక్కుముడులను సులువుగా పరిష్కరించడాన్ని ప్రదర్శన ద్వారా వివరించిన తీరు ఆకట్టుకుంది. క్విజ్ పోటీలలో అదరగొట్టారు. ప్రదర్శనలను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, హెచ్ఎంలు, ఉపాధ్యాయలు, విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ఎంఈఓ శ్రీనివాస్ ప్రశంసించారు. అంతకుముందు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- మానవపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు, ఉపన్యాసాలను నిర్వహించారు.
- కేటీదొడ్డి మండలం చింతలకుంట జెడ్పీ హెచ్ఎస్‌లో శ్రీనివాసరామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకు ముందు వివిధ బోధన అభ్యసన సామగ్రిని ప్రదర్శించారు.
- మల్దకల్ మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అమరవాయి, మల్దకల్, బిజ్వారం, తాటికుంట, కుర్తిరావులచెర్వు, ఎల్కూరు, నాగర్‌దొడ్డి, మద్దెలబండ గ్రామాల్లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- ఉండవెల్లి మండలంలో శ్రీనివాస రామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించారు. జెడ్పీహెచ్ఎస్‌లో గణిత శాస్త్రంలోని పలు రకాల వస్తువులను విద్యార్థులు ప్రదర్శించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- గట్టు మండలంలోని చాగదోణలో హెడ్మాస్టర్ మోహన్‌రెడ్డి, గణిత ఉపాధ్యాయుడు నర్సింహులు ఆధ్వర్యంలో విద్యార్థులు 1729 రామానుజన్ సంఖ్య ఆకారంలో కూర్చొని ఆకట్టుకున్నారు.
- ఇటిక్యాల మండలం చాగాపురం ప్రభుత్వ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత క్విజ్ పోటీలను నిర్వహించారు.
- ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఏకశిల పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు నిర్వహించారు.



చాగాపురంలో..



కేటీదొడ్డి: చింతలకుంటలో..



మల్దకల్‌లో..

ధ్యాన సాధన నిత్య జీవితంలో భాగం కావాలి



బ్రహ్మకుమారీస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ కేశవ్



మల్దకల్‌లో విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

గద్వాలటౌన్: నిత్యం ధ్యాన సాధన చేయడం వల్ల పూర్తి ఆరోగ్యంగా జీవించే అవకాశం ఉందని, అందువల్ల ధ్యాన సాధన నిత్య జీవితంలో భాగం కావాలని మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ధ్యానం ద్వారా శాంతి, ఆనందం, స్వచ్ఛత లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారి మంజుల, డాక్టర్ లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో..

స్థానిక ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మీనాక్షి మాట్లాడారు. ధ్యానం భారతీయ సాంస్కృతిక, ఆధ్యాత్మిక జీవన వారసత్వమని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జగన్‌మోహన్, తదతరులు పాల్గొన్నారు.

ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం..

మల్దకల్: ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, ఇన్‌చార్జీ ఎంఈఓ సురేష్‌లు విద్యార్థులకు సూచించారు. మల్దకల్ జెడ్పీహెచ్ఎస్‌లో ధ్యాన నిపుణులు కొండారెడ్డి, నీరజలు విద్యార్థులకు ధ్యానం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ వెంకటయ్య



సర్వే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ రామకృష్ణ

అయిజ: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో ముమ్మరంగా సాగుతోంది. మండలంలోని సంకాపురంలో సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీఓ వెంకటయ్య పరిశీలించారు. ఈనెల 16న ప్రారంభించిన సర్వే మొత్తం 26 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇద్దరు రెవెన్యూ సిబ్బంది, ముగ్గురు ఐకేపీ సీసీలు, ఏఈఓ పనిచేస్తున్నారని తెలిపారు. సర్వేను పరిశీలించేందుకు ఎనిమిది మంది సూపర్‌వైజర్లను నియమించినట్లు పేర్కొన్నారు. ఈనెల 31వరకు సర్వే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఎంపీడీఓ తెలిపారు.

శాంతినగర్: ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పక్కాగా సేకరించాలని ఎంపీడీఓ రామకృష్ణ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వడ్డేపల్లి మండలంలోని కొంకల గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీఓ పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఎంపీడీఓ వెంట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్ప ఉన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు



కేటీదొడ్డిలో మాట్లాడుతున్న గాజుల కృష్ణారెడ్డి



జల్లాపురం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం

మానవపాడు: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేయాలని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జల్లాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను తల్లిదండ్రులను సన్మానించారు.

అజ్ఞానపు బానిసత్వం తొలగించేదే అక్షరం

కేటీదొడ్డి: అజ్ఞానపు బానిసత్వాన్ని తొలగించేదే అక్షరమనే ఆయుధమని యువ నాయకులు గాజుల కృష్ణారెడ్డి అన్నారు. కొండాపురంలోని ఉన్నత పాఠశాలలో హెచ్ఎం, ఇన్‌చార్జి ఎంఈఓ వెంకటేశ్వరరావు అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.

చదువుకునే వాతావరణం కల్పించాలి

ధరూరు: విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు కూడా పర్యవేక్షించి వారికి చదువుకునే వాతావరణాన్ని కల్పించాలని ఇన్‌చార్జి ఎంఈఓ రవీంద్రబాబు అన్నారు. రేవులపల్లి ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. అనంతరం శ్రీనివాస రామానుజం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లులర్పించారు.

విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి

రాజోలి: విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంవీ ఫౌండేషన్ మండల ఇన్‌చార్జి హనిమి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ భగీరథ రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు నిషాక్ పాల్గొన్నారు.

విద్యార్థులు పోషకాహారం తీసుకోవాలి

శాంతినగర్: పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థులు చదువులో రాణిస్తారని రామాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ అన్నారు. రామాపురం పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవేందర్‌రెడ్డి, వీరేశప్ప, మధు, శ్రీను, మాసూమ్, సత్యనారాయణ, గౌరీదేవి, సాయిబాబా, వెంకటమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా

ఉండవెల్లి: మండలంలోని జాతీయ రహదారి నుంచి మండల కేంద్రానికి ట్రాక్టర్‌పై వేరుశనగ పొట్టుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. జాతీయ రహదారి నుంచి మండల కేంద్రానికి వెళ్లే దారి దెబ్బతినడంతో వేరుశనగ పొట్టుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది.

మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

గట్టు: ఎస్పీ ఆదేశాలతో గట్టు పోలీసులు బాలిక మిస్సింగ్ కేసు శనివారం ఛేదించారు. మిస్సింగ్ అయిన బాలిక మొబైల్‌ఫోన్ సిగ్నల్‌తో పాటుగా ఇతర విషయాల ఆధారంగా బాలిక ఆచూకీ కనుగొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గట్టు పోలీస్ స్టేషన్ సందర్శనకు వచ్చిన ఎస్పీ శ్రీనివాసరావుకు ముచ్చోనిపల్లెకు బాధిత కుటుంబ సభ్యులు తమ బాలిక కన్పించకుండా పోయిందని, ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేశామని, ఇప్పటికి తమ కూతురు ఆచూకీ తెలియడం లేదని ఎస్పీతో మొర పెట్టుకున్నారు. దీంతో ఎస్పీ బాలిక మిస్సింగ్ కేసును త్వరిత గతిన ఛేదించాలని పోలీసులను ఆదేశించడంతో గద్వాల సీఐ శ్రీను ఆధ్వర్యంలో ఎస్ఐ మల్లేష్‌లు కేసుపై దృష్టిని సారించారు. సాంకేతికతల ఆధారంగా కేసును గట్టు పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. మిస్సింగ్ అయిన బాలికను గుర్తించి, బాలికను భరోసా కేంద్రానికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. తమ కూతురు మిస్సింగ్ కేసును ఛేదించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకు బాలిక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

నల్లటి దుస్తులతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన



దీక్ష శిబిరంలో నల్లటి దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

గద్వాలటౌన్: జిల్లాలోని విద్యాశాఖలో సమగ్ర శిక్ష అభియాన్ కింద 20 ఏళ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్న తమను తక్షణం క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శనివారం 12వ రోజుకు చేరింది. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వేరువేరుగా సంఘీభావం ప్రకటించి దీక్షలో పాల్గొన్నారు. కేజీబీవీ సీఆర్‌టీలు, సీఆర్‌పీలు, డీఎల్ఎంటీ, సీసీఓ, పీటీఐ, యూఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్లకార్డులు చేతబట్టి దీక్ష చేపట్టారు. అనంతరం నల్లటి దుస్తులు ధరించి వినూత్నంగా నిరసన తెలిపారు. డిమాండ్ల సాధన కోసం నినదించారు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా, ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు కనీస వేతన స్కేల్‌ను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు హుస్సేనప్ప, గోపాల్, ప్రణీత, శేషన్న, రామంజనేయులు, జనార్ధన్, ఖాజా, సమి, శ్యామ్, శ్రీనివాసులు, యువరాజు, నర్సింహ, కేజీబీవీ ఎస్ఓలు తదితరులు పాల్గొన్నారు.

నీళ్ల బావిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



గట్టులో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

గట్టు: చాగదోణ గ్రామంలో నీళ్ల బావిని ఆక్రమించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శివశంకర్‌కు గ్రామస్తులతో కలిసి మాచర్ల ప్రకాష్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ చాగదోణలో చాలా కాలంగా దళితులంతా తాగు నీటిని వాడుకునే నీళ్ల బావిని అదే గ్రామానికి చెందిన బోయ సుంకన్న, బోయ రాముడు ఆక్రమించుకున్నట్లు పేర్కొన్నారు. నీళ్ల బావి దగ్గరకు రానివ్వకుండా అడ్డుకుంటున్నట్లు తెలిపారు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌పీ టీం జిల్లా అధ్యక్షుడు బండారి సునంద్, చాగదోణ మాజీ సర్పంచ్ శంకరన్న, మాజీ ఎంపీటీసీ సామేల్, గ్రామస్తులు దేవన్న, సునంద్, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి వైజ్ఞానిక మహాసభలు



అలంపూర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

అలంపూర్: రాష్ట్రంలోని విద్యారంగ అభివృద్ధికి విద్యా వైజ్ఞానిక సభలు తోడ్పాటును అందిస్తాయని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ అన్నారు. అలంపూర్ పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్య వైజ్ఞానిక మహాసభల పోస్టర్‌ను ఎంఈఓ అశోక్‌కుమార్, ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు రాముడు, మాబుసాబ్, సువిజ్ఞానం, స్వరాజ్ బాబు, రాజకుమార్, వెంకట్రాముడు, వెంకటస్వామి, మధు నాయుడు, చిన్న మద్దిలేటి, శ్యాంసన్, సుందర్ రాజు, రాజశేఖర్, శ్రీనివాసులు, ముస్తాక్ అహ్మద్ , మునిస్వామి, అనిల్ కుమార్, రమణారెడ్డి, పెద్దయ్య నాయుడు, మహిళా ఉపాధ్యాయులు సుజాత, అన్నపూర్ణ, మరియమ్మ, అశ్విని, రాజేశ్వరి ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఎర్రవల్లి: మండల కేంద్రంలోని సరస్వతి పాఠశాలకు చెందిన విద్యార్థులు మనోజ్, నవనీత్‌లు రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల కరస్పాండెంట్ మధుశేకర్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ నెల 19న జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి 600మీ పరుగు, 6.0 మీటర్ల లాంగ్‌జంప్ (అథ్లెటిక్స్) పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 31న వరంగల్ జిల్లాలోని హన్మకొండలో రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

'రైతులను దోచుకుంటున్నారు'



వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న పల్లయ్య

అయిజ: కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొంతమంది నిర్వాహకులు రైతులను దోచుకుంటున్నారని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య ఆరోపించారు. శనివారం పులికల్ గ్రామంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ప్రతి 40 కేజీల బస్తాకు బస్తా బరువును మాత్రమే అదనంగా తీసుకోవాలని, 41.3 కేజీల వడ్లు అదనంగా తీసుకుంటున్నారని అన్నారు. గన్నీ బ్యాగులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కొంతమంది రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రామాంజనేయులు, మత్తాలి, మాదవ్, తిరుమలేష్, లక్ష్మన్న, భీమన్న, ఈరన్న, రంగన్న పాల్గొన్నారు.

యేసు జననం గొప్ప సందేశం

- ఆకట్టుకున్న ప్రదర్శనలు



క్రీస్తు జననం నాటికను ప్రదర్శిస్తున్న సందేస్కూల్ విద్యార్థులు



రాజోలిలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న ఆస్పత్రి సిబ్బంది

గద్వాలటౌన్: పరిశుద్ధాత్మ కుమారుడిగా యేసు క్రీస్తు జననం ప్రపంచ మానవాళికి శాంతి సందేశం ఇచ్చిందని, ఆ కరుణామయుడి జన్మదినం అందరికీ ఎంతో శుభదినమని పలువురు సందేశకులు అన్నారు. క్రిస్మస్ సందర్భంగా శనివారం ఎంబీ మిస్పా చర్చిలో ప్రదర్శించిన 'క్రీస్తు జననం' నాటిక ఆకట్టుకుంది. స్వాగత నృత్యంతో పాటు వైవిధ్య ఆహార్యం, అభినయంతో పండగ ప్రత్యేకతను సండే స్కూల్ విద్యార్థులు ప్రదర్శన ద్వారా చాటి చెప్పారు. కార్యక్రమానికి జిల్లా కేంద్రంలోని క్రైస్తవులు పెద్ద సంఖ్యలో హాజరై నాటికను తిలకించారు. కార్యక్రమంలో చర్చి కమిటీ చైర్మన్ ప్రభుదాస్, పాస్టర్ చార్లెస్ శాంతిరాజ్, కార్యదర్శి సైమన్ సుధాకర్, కోశాధికారి రవిప్రకాష్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో సెమీ క్రిస్మస్ వేడుకలు

రాజోలి: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్, డాక్టర్ మధుబాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. కొవ్వొత్తులను వెలిగించారు. కార్యక్రమంలో రంజిత్ కుమార్, హెలెన్, రామకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి దిష్టిబొమ్మ దహనం

గట్టు: కేవీపీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. బస్టాండ్ ఆవరణలో కేవీపీఎస్ నాయకులు కేంద్ర మంత్రి అమిత్ షా తీరుపై మండి పడ్డారు. అంబేడ్కర్‌ను అవమానిస్తే రాజ్యాంగాన్ని అవమానించినట్లేనని తెలిపారు. కేంద్ర మంత్రిని తక్షణమే మంత్రి వర్గం నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కర్రెప్ప, సీపీఎం మండల కార్యదర్శి బద్రి, ఆరగిద్ద జయప్ప, రాయాపురం కర్రెప్ప, రాముడు, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.



తుమ్మిళ్లలో ప్రత్యేక పూజలు



రాజోళి: మండలంలోని తుమ్మిళ్ల గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ చేసి 41 రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



అయిజ: ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఆయన అభిమానులు అయిజలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో జగన్ మోహన్‌రెడ్డి బ్యానర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి అభిమానులు వీరేష్ చారి, అశోక్, సూరి గౌడ్, శేఖర్, తరుణ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.